ఆంక్షలు లేకుండా రైతుభరోసా ఇవ్వాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, జనవరి 4 : రేవంత్‌రెడ్డి అబద్ధాలు మాని.. రైతుభరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకుడు కొండం రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఇట్ట మేన శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. శనివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు.మల్లన్నసాగర్ పనికిరాని ప్రాజెక్టు అని, అవసరం లేకున్నా నిర్మించారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్‌రెడ్డి నేడు హైదరాబాద్‌కు 20 టీఎంసీల నీళ్లు తీసుకుపోవడానికి ప్రతిపాదనలు ఎలా చేశావు అని ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇచ్చి ఆదుకుంటామని రేవంత్‌రెడ్డి గద్దెనెక్కిన తర్వాత తెడ్డు చూపిస్తూ రోజుకో కొర్రీ పెడుతూ రైతులను అవహేళన చేస్తున్నాడని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల మంత్రి హరీశ్‌రావు ముందుచూపుతో మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మించారని గుర్తుచేశారు. ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బొడిగం పద్మాకృష్ణారెడ్డి

కొమురవెల్లి, జనవరి 4 : మండలంలోని మర్రిముచ్చాలకు చెందిన ఆటోడ్రైవర్ తలారి బాలనర్సు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతుడి కుటుంబ సభ్యులను శనివారం మాజీ సర్పంచ్ పద్మాకృష్ణారెడ్డి పరామర్శించడంతో పాటు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హైనా దాడిలో లేగదూడ మృతి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 4: హైనా దాడిలో లేగదూడ మృతి చెందిన సంఘటన ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తిగుళ్ల సంపత్ అనే రైతు వ్యవసాయ బావి వద్ద ఉన్న పశువుల పాకలో లేగదూడను కట్టివేసి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. శనివారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లి చూడగా లేగదూడ హైనా దాడి చేయడంతో మృతి చెందినట్లు గుర్తించాడు. దీంతో ఘటనా స్థలాన్ని ఫారెస్టు బీట్ ఆఫీసర్ రాముడు, బైరాన్‌పల్లి పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణి సందర్శించి పంచనామా నిర్వహించారు.

వానరానికి ఆంత్యక్రియలు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 4 : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రాజీవ్ రహదారిపై శనివారం గుర్తుతెలియని వాహనం వానరాన్ని ఢీ కొనడంతో మృతిచెందింది. వానరానికి ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు దహన సంస్కారాలు చేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు సంతోష్, శివలింగు రాజేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, ఆకాశ్ ముదిరాజ్, సాయి, కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 4 : గజ్వేల్ పట్టణంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పార్టీలకతీతంగా నిర్వహించే మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణమాదిగ కోరారు. శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో పీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, ప్రొఫెసర్ ఖాసీం, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న హాజరవుతారన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ శనిగరి రమేశ్, పైసా బాబు, చిన్నరాజీగారి మధు, కరుణాకర్, రాజు, భాస్కర్ కనక రాజు, అజయ్ పాల్గొన్నారు.

గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత మేళా

గణిత మేళాను తిలకిస్తున్న కొమురవెల్లి ఎంఈవో రమేశ్ తదితరులు

కొమురవెల్లి, జనవరి 4 :మండలంలోని గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన గణితమేళాకు ముఖ్య అతిథిగా ఎంఈవో రమేశ్ హాజరై మాట్లాడుతూ గణితం అభ్యసిస్తే మిగిలిన అన్ని సబ్జెక్టులు సులభంగా అర్థమవుతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాజు, గణిత ఉపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బస్టాండ్‌లో క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్ బస్టాండ్ ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, జనవరి 4: హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి బస్టాండ్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బస్టాండ్ లోపల సౌకర్యవంతమైన క్యాంటీన్ ఉండేదని, ఆదునీకరణ పనుల్లో భాగంగా క్యాంటీన్‌ను తొలిగించడం వల్ల ప్రయాణికులకు అసౌకర్యంగా మారుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్య హయాంలో బస్టాండ్ నిర్మాణం జరిగిందని, అప్పటి శిలాఫలకాన్ని అధికారులు తొలిగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్ బొజ్జ హరీశ్, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి సతీశ్, లక్ష్మణ్, సునీత పాల్గొన్నారు.

ఉద్యోగుల కరువు భత్యం విడుదల చేయాలి

హుస్నాబాద్, జనవరి 4: ఉద్యోగుల కరువు భత్యం, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన టీఆర్‌టీఎఫ్ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని నియమించారు. మండల ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, ఆర్థిక కార్యదర్శిగా ముజాంబిల్‌ఖాన్, గౌరవాధ్యక్షుడిగా గుజ్జుల ప్రభాకరావును ఎన్నుకున్నారు. సమావేశంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుగులోతు గాంధీ, ఉపాధ్యాయులు పి మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

దుండగుడికి రిమాండ్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 4 : స్కూల్ వాహనంతో పాటు కారును తగల బెట్టిన దుండగుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డి పల్లిలో శనివారం చోటు చేసుకుంది. దుబ్బాక సీఐ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన ఆగుల రవి గ్రామంలోనే గోల్కొండ మోడల్ స్కూల్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ 24వ తేదీ రాత్రి రవి తన ఇంటి ముందు టాటా మ్యాజిక్ స్కూల్ వాహనం, టాటా ఈకో కారు ఉంచి ఇంటిలో నిద్రకు ఉపక్రమించాడు. అదే గ్రామానికి చెందిన బుక్క సర్దార్ పాషా (29) రవితో తనకు ఉన్న పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని తన బెక్‌లోని పెట్రోల్ తీసి అదే రాత్రి రెండు వాహనాలపై పోసి నిప్పంటించాడు. బాధితుడు ఆగుల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అనుమానంతో బుక్క సర్దార్ పాషాను పట్టుకొని విచారణ చేపట్టగా తానే వాహనాలకు నిప్పు పెట్టినట్లు అంగీకరించాడు.సీఐ,ఎస్సై వీ.హరీశ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

సదస్సులో పాల్గొన్న వక్తలు,అధ్యాపకులు

సిద్దిపేట టౌన్,జనవరి 4 : విద్యార్థులు,పరిశోధకులకు జాతీయ సదస్సు చాలా ఉపయోగపడే విధంగా నిర్వహించారని ప్రముఖ వక్త దీప్తి నిర్వాహకులను అభినందించారు.సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ..రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధకులు,విద్యార్థులు తమ పరిశోధనలను సమర్పించి తమ ప్రతిభను కనబర్చారన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ చాటిన పరిశోధకులను అధ్యాపకులు సత్కరించారు. సదస్సు కార్యదర్శి మదన్‌మోహన్,కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డిని ప్రిన్సిపాల్ అభినందించి సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి,అధ్యాపకులు సుదర్శనం, మధుసూదన్, సులేమాన్,రాణి,శైలజ, రోహిణి, మహేశ్వరి, అహ్మద్, స్రవంతి, రాయుడు పాల్గొన్నారు.

తులం బంగారం హామీ ఏమైంది?

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- వారం రోజుల్లో కూటిగల్‌కు గోదావరి జలాలు
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ధూళిమిట్టలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 4: కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా ఆడబిడ్డలకు రూ. లక్షా16వేలతో పాటు తులం బంగారం ఎప్పుడిస్తారని గ్రామాలకు వెళ్లినప్పుడు ఆడబిడ్డలు అడుగుతున్నారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాల్లో లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందేవిధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. చేర్యాల ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించాలని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. నీలిమా దవాఖాన ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు పార్టీలకతీతంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానన్నారు. వారం రోజుల్లో కూటిగల్ నల్లచెరువును గోదావరి జలాలతో నింపి, అక్కడి నుంచి ధూళిమిట్ట మండలంలోని పలు చెరువులను గోదావరి జలాలతో నింపి మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్ఎంపీపీ మలిపెద్దిసుమలతామల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మీసాగర్, వంగ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మద్దూరులో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 4 : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు.బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన బీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించామని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గురుకులంలో రోజురోజుకు విద్యార్థులు చనిపోతున్నా సర్కారు చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేసే విధంగా బీఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులతో కలిసి ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేశ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేశ్‌గౌడ్, పోతిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గర్నెపల్లి చంద్రం, నాయకులు యాట భిక్షపతి, బంగారి గల్ల కిరణ్‌కుమార్, తాండ్ర సాగర్, తాండ్ర ఆంజనేయులు, గొల్లపల్లి మహేశ్, పోరెడ్డి నవీన్, నరేశ్, వినోద్ పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకలు

బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు, మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ముచ్చాల వంశీ పుట్టిన రోజు వేడుకలను చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా వంశీతో కేకు కట్ చేయించి నాయకులకు, కార్యకర్తలకు అందించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దినేశ్‌తివారీ, నాయకులు కోతి దాసు, అరిగె కనకయ్య, పచ్చిమడ్ల సిద్దిరాములు, ఎర్రోళ్ల యాదగిరి,శనిగరం లక్ష్మణ్, కల్వాల రాజిరెడ్డి, రాము పాల్గొన్నారు.

కార్మికవర్గంపై దాడులు పెరిగాయి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

సిద్దిపేట అర్బన్, జనవరి 4 : ప్రపంచంలో పాలకవర్గాలు కార్మిక వర్గం, వారి హక్కులు, సౌకర్యాలు, చట్టాలను హరిస్తున్నాయని, దేశంలో మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో రెండు రోజుల పాటు జరిగే తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, కొంతమంది సంపన్నులు ఆదానీ, అంబానీ లాంటి వారికి దేశ సంపదను కట్టబెట్టడానికి కేంద్రం నిర్ణయాలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ నూతన ఆర్థిక విధానాలు తీసుకువస్తే, వాటిని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక వర్గ హక్కులను కేంద్రం కాలరాయడానికి ప్రయత్నిస్తుందని, వచ్చే ఏప్రిల్ ఒకటి నుంచి ఆ కోడ్‌లు అమలు చేయాలని కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నాయన్నారు. లేబర్ కోడ్‌లు అమలు కాకుండా మిలిటెంట్ ఉద్యమాలకైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 2023 విద్యుత్ సవరణ చట్టాలు, ఇతర సంస్కరణల వల్ల తెలంగాణలో ఆహార సంక్షోభం వచ్చే అవకాశం ఉందని, ఇక్కడ ఎక్కువ రైతులు బోరు, బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యుత్ కార్మికుల గురించి, ఇతర ఎన్నో రకాల హామీలు ఇచ్చి ఇపుడు వాటిని అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

గజ్వేల్, జనవరి 4: గజ్వేల్ ప్రభుత్వ మోడల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో మెస్ బిల్లులు కట్టలేక హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో రెసిడెన్షియల్ హాస్టల్‌గా ఉండేదని, దానిని మేనేజ్‌మెంట్ హాస్టల్‌గా మార్చి విద్యార్థులే హాస్టల్ నడుపుకోవాలని, ప్రతి నెలా బిల్లు కట్టుకోవడంతో ప్రైవేట్ హాస్టల్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, రంజిత్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్యక్షుడిగా కుమార్

సిద్దిపేట టౌన్,జనవరి 4 : సిద్దిపేట వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ సమక్షంలో శనివారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మురంశెట్టికుమార్,ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ,కోశాధికారిగా రమేశ్, వీఆర్‌వోగా వీరేశంతో కార్యవర్గం ఏర్పడింది. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు నేతి వేణు,మంకాల నవీన్‌కుమార్,శంశాక్ పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



చేర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంవీఐ క్రిస్టోఫర్ తదితరులు

చేర్యాల, జనవరి 4 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని చేర్యాల ఎంవీఐ క్రిస్టోఫర్ కోరారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం పట్టణంలోని వాహనదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది జితేందర్‌రెడ్డి, జయల్మో, నరేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు

గజ్వేల్, జనవరి 4: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ప్రమాదాలను అరికట్టవచ్చని ఎంవీఐ క్రిస్టోఫర్, సీఐ సైదా అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. డీఎం పవన్, బాబునాయక్, జమీల్, శ్యామ్‌సుందర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కృషిచేయాలి

సిద్దిపేట టౌన్,జనవరి 4 : ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిద్దిపేట ఎంవీఐ శంకర్ నారాయణ సూచించారు.సిద్దిపేట ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రైవర్లు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని , అందరూ రోడ్డు భద్రత నియమావళిని పాటించాల న్నారు. అంతకు ముందు డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి,ట్రాఫిక్ ఎస్సై గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాద రహిత ఆర్టీసీ తమ లక్ష్యమని, అందుకు అందరు జాగ్రత్తగా బస్సులు నడపాలని సూచించారు. ఏఎంవీఐ నేహ, ఆర్టీసీ సిబ్బంది మహేశ్వ రి,రంజిత్‌కుమార్, కనకలక్ష్మి,డ్రైవర్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

రియల్టర్లపై చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్, జనవరి 4: కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిలో చెట్లు కొట్టేసి, మట్టిపోసి ఆక్రమించుకునేందుకు యత్నించిన రియల్టర్లను గుర్తించి వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని సీపీఐ నాయకులు కలెక్టర్ మనుచౌదరిని కోరారు. శనివారం హుస్నాబాద్ పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ ఆధ్వర్యంలో కలిసి రియల్టర్ల కబ్జాపై ఫిర్యాదు చేశారు. అనంతరం దుండగులు మట్టిపోసిన ప్రభుత్వ భూమిని సందర్శించారు. సీపీఐ నాయకులు సంజీవరెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, మల్లారెడ్డి, ఎల్లయ్య, తగరపు స్వామి ఉన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

అక్కన్నపేట: మహిళలకు బహుమతులు అందజేస్తున్న తిరుపతినాయక్

అక్కన్నపేట, జనవరి 4: మండల వ్యాప్తంగా ఐకేపీ(సెర్ప్) ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికల వద్ద మహిళలు, యువతులు రంగ రంగులతో ముగ్గులు అందంగా వేశారు. ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.అక్కన్నపేటలో జరిగిన పోటీల్లో గిరిజన నాయకుడు ధరావత్ తిరుపతినాయక్ 30 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్నవారందరికీ టిఫిన్ బాక్స్‌లు బహుమతిగా అందజేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మహిళ సంఘాల వీవో అధ్యక్షులు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: మహిళలకు బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకట్, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, జనవరి 4: తెలంగాణలోని మహిళలు వేసే ముగ్గులు ఇక్కడి సంస్కృతితో పాటు సామాజిక అంశాలకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్ అన్నారు. శనివారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అందించిన బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంకటి నళినీదేవి, వల్లపు రాజు, పున్న లావణ్యసది, చిత్తారి పద్మ, నాయకులు పూదరి శ్రీనివాస్, బంక చందు, రమేశ్, బోన గిరి రజిత, మెప్మా అధికారి రాజు, ప్రతినిధులు పరకాల పద్మ పాల్గొన్నారు

చేర్యాలలో మృతుడి కుటుంబానికి చేయూత

చేర్యాల, జనవరి 4 : మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకుచెందిన భూమిగారి నర్సయ్య మృతి చెందాడు. శనివారం వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం 50కిలోల బియ్యం, బాబుజగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు 25కిలోల బియ్యాన్ని అందజేశారు. నాయకులు నాగిని మల్లేశం, బస్వగల్ల నవీన్, భూమిగారి మధుకర్,పోతుగంటి కరుణాకర్,చిన్న, ప్రేమ్‌కుమార్, భిక్షపతి, యూత్ అధ్యక్షుడు పోతుగంటి కరుణాకర్, సభ్యులు నవీన్, మధు, చిన్న,మల్లేశం, భాస్కర్, ప్రేమ్, వీరు పాల్గొన్నారు

విద్యాభివృద్ధికి సహకరించాలి

చేర్యాల, జనవరి 4 : టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మండల విద్యావనరుల కేంద్రం ఎదుట ఎంఈవో రచ్ఛ కిష్టయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగల సంఘంలో పనిచేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని అభినందించారు.మండలంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్